# అన్నీ నల్లకాకులే

భూష్టకర రవి




రన్నా ఏదన్నా లంచం — కాదుకాదు — కనీసం ఒక్క వక్కపొడి పేకెట్, ఆఫ్టరాల్ — అయిదు పైసల పేకెట్ అయినా, తీసుకున్న దాఖలా వుందా ?

తంచనుగా ఆఫీసు కొస్తాడు. లంచవరు ఖచ్చితంగా ఇస్తాడు. అయిదూ దాటాక, అయిదు నిమిషాలు ఎవరేనా వుంటే, గుండేసి కాల్చేస్తానన్నంత కోపమై పోతాడు.

ఇంత సహృదయుడైన ఆఫీసర్ ఆశీర్వాదం గారికి తలుచుకోగానే, భూపతి ఒళ్ళు పులకరించి పోయింది.

'...తప్పు — మీరంటున్నది తప్పు. అన్నీ నక్షత్రాలేనా ? చందమామ మీ దృష్టికి ఆనడా ?' అని గట్టిగా అరవాల్ననిపించి, వెనక్కి తిరిగి చూశాడు.

ఆ బట్టతల శాస్త్రి, పక్కనేవున్న మరో బుట్టతల ఆసామీతో, గుట్టు చప్పుడు కాకుండా, ఎప్పుడో దిగిపోయాడు. వక్కపొడి కోసం జేబులో చెయ్యి పెటాడు భూపతి.

చేతికి తగిలిన కవర్ను బైటకు తీసి చూసుకున్నాడు.

స్టేషనరీ తమకు, తన ద్వారా పంపమని మరో బ్రాంచి ఆఫీసుకి రాసిన వుత్తరం ఒక కవర్లోనూ, ప్రయాణ భత్యంగా ఇచ్చిన ముప్ఫై రూపాయలు మరో కవర్లోనూ పెడుతూ, ఆశీర్వాదంగారు చెప్పిన మాటలు తలుచుకుంటే, ఏ తండ్రీ తన కొడుక్కి కూడా అంతలా చెప్పడనిపించింది.

'చూడు భూపతీ, నువ్వు కుర్రవాడివి. అనుభవం లేనివాడివి. ఆఫీసు పనులంటే చాలా మెలకువతోనూ; అణుకువతోనూ చేసుకుపోవాలి. ముళ్ళకంపలో చిక్కుకున్న గాలిపటాన్ని ఎంత జాగర్తగా తియ్యాలో నీకు వివరించ నక్కరలేదు. బస్ టిక్కట్లు వుంచు. రశీదులు వుంచు. అక్కడ స్టాకు వెరిఫై చేసి, అన్నీ జాగర్తగా లెక్క పెట్టి, పేక్ చేయించు. పనివుంది కదా అని భోజనం మానేసి మరీ ఉక్కిరి బిక్కిరి అవకు. భోంచేసి, ఓగడీ రెష్టు తీసుకుని, సాయంత్రం బస్సుకి బయలుదేరు. ముప్ఫై సరిపోతుందా, లేపోతే, మరో పదిమ్మంటావా ...?'

అసలు ఆఫీసర్లంటే, కింద ఉద్యోగస్తులు హడలి ఛస్తారనీ, చండ శాసనుడిలా, వాళ్ళు రెండుపక్కలా వాడిగల కత్తులు వాడుతారనీ, తాను అనేకచోట్ల విన్నాడు. గానీ, వీటన్నిటికీ విరుద్ధంగా, తానీనాడు చూస్తున్నదేమిటి ? వింటున్నదేమిటి ?

అసలు ట్రావెలింగ్‌కి 'ఏదో అడ్జస్ట్ చేసుకు వెళ్ళండి — బిల్లు పెడతారుగా, అప్పుడు పేమెంట్ చేస్తాం — ' అని పురమాయించే ఆఫీసర్లు చాలామంది వుంటారు.

అలాంటిది, ఆశీర్వాదంగారి మాటలు భూపతికి ఎంతో ఆనందాన్ని కలగజేశాయి.

తాను, ఆఫీసుగది దాటుతూండగా జరిగిన సంభాషణ కూడా అతని మదిలో కదిలింది.

'ఆ...ఇదిగో భూపతీ...పలాసాలో, బస్సు ఎక్కువసేపు ఆగితే, మంచి జీడిపప్పు దొరికితే పేకట్లలో అమ్ముతార్లే, ఒక్క అరకేజీ తీసుకురా...ఇదిగో డబ్బు...'అంటూ ఆయన జేబులు తడుముకున్నారు గానీ, జేబులో వంద రూపాయల నోటుతప్ప, చిల్లరలేదు.

'పోన్లే. చిల్లరలేదు. మరోసారి చూద్దాం. నువ్వెళ్ళిరా...'

'అదేవిటి సార్ ... నేను తెస్తానుగా ... వచ్చాక చూసుకోవచ్చులెండి...' అన్నాడతను.

'అబ్బెబ్బె.. వద్దులేవోయ్...ఇప్పుడేంకొంప మునిగిందీ ? జీడిపప్పు లేకపోతే, తిన్నది మింగుడు పడదా ఏం ? ఏదో మా చంటి దానికి ఇష్టమనీ, తోవలో దొరుకుతుందనీ...' సంభాషణ సాగదీసి ఆపేశారు ఆశీర్వాదంగారు.

'పలాసా ... పలాసా ... దిగి కాఫీలు తీసు కుంటే, వెళ్ళండిసార్ ...' అన్న కండక్టర్ కేకలతోనూ, ఆగిన బస్సు కుదుపుతోనూ, ఆలోచనలను ఆపేశాడు భూపతి.

బస్సుదిగి, ఎదురుగా కనిపించిన కొట్లో, జీడిపప్పు బేరంచేశాడు. కేజీ పదహారు అన్నాడు ఆశీర్వాదంగారు, అరకేజీ అన్నా, కేజీ తీసుకెళ్తే ఏం ? ఎప్పుడూ ఏపనీ చెప్పని ఎవరిదగ్గరా ఏమీ ఆశించని అంత గొప్ప మంచి మనస గల ఆఫీసర్ ఆశీర్వాదంగారికి, ఆ మాత్రం తీసికెళ్తే ఏం ? వద్దన్నా, ఆయన తిరిగి డబ్బు ఇవ్వడం మానతారా ?

ఎందుకేనా మంచిదని, పట్టుకున్న స్వంత డబ్బు ఇరవైలో పదహారు పెట్టి ఒక కేజీ జీడిపప్పు కొని, కాస్త కాఫీ తాగి, తిరిగి బస్సెక్కాడు భూపతి.

* * *

'నమస్తే సార్ ...' అంటూ ఉత్తరం అందిచ్చాడు భూపతి.

'ఆ... మీరేనా భూపతి... స్టాక్ తీసి కెళతారా. చాలా సెల్‌సెల్‌గా వున్నట్టున్నాయి. వెరిఫై చేసి, పేక్ చేసి తీసి

# అన్నీ నల్లకాకులే

కెళ్లండి ...' అంటూ బెల్ కొట్టారు, బ్రాంచాఫీసర్ శర్మగారు.

'చూడు నందయ్యా — ఈయనకు మొన్న హైదరాబాదు నుండి వచ్చిన స్టాక్ చూపించు...' అన్నారు వచ్చిన ప్యూన్‌తో.

చేతిలోవున్న సంచి, ఆ పక్క టేబిల్ మీద వుంచి, భూపతి నందయ్యని అనుసరించాడు.

ఆ గదిలో — పనికిరాని డొక్కులు, చిరిగిన గోనెలు, చెల్లాచెదరై గది నాలుగు మూలలా విస్తరించివున్న ఫారాలు, కొడవలిలా మారిన స్కేళ్లు, స్వైర విహారం చేస్తూ ఆ మూల నుంచి ఈ మూలకి నృత్యంచేసే ఎలుకలు — అదొక చిట్టడివిలా వుంది.

అవన్నీ ఎలా బయటకు తియ్యడమో, ఎలా లెక్కపెట్టడమో, అంతు చిక్కలేదు భూపతికి.

"తారలు ఫొటోలు కావాలా ?"

సినీతారలు అక్కినేని, ఎన్టీఆర్, శోభన్, కృష్ణ, కృష్ణంరాజా, రామకృష్ణ, జమున, వాణిశ్రీ, శారద, విజయనిర్మల, చంద్రకళ, లక్ష్మి మొదలగువారి పెద్ద (క్యాబినెట్)సైజు ఫొటోలు కావాలంటే ఈ క్రింది అడ్రసుకు, ఫొటోకు రు. 5 ల చొప్పున మనీయార్డరు చేయండి. మనీయార్డరు ఫారంకూపనుపై మీకు కావలసిన తార ఫొటో పేరు రాసి, మీ అడ్రసు పెద్ద అక్షరాలతో వ్రాయండి.

వై. కె. మూర్తి
దాసరివారివీధి, విజయవాడ—2.

నందయ్యతోపాటు, తానూ ఆ చీకటి గుయ్యారంలో జొరబడి (ఆ గది కిటికి విరిగిపోతే, ఒక బల్లవేసి మేకులు కొట్టారు. వైర్‌కి బల్బులేదు. అంచేత గాలి, వెలుతురూ మృగ్యం ఆ గదిలో.) ఒకొక్కటీ బయట వెయ్యసాగేడు భూపతి.

'ఇంతేబాబు... ఈ యాఫీసు పన్లంటే— ఏలకి ఏలు కర్సుపెడతారుగాని, ఈ గదిలో బలుపెయ్యమంటే, బడజెట్టు నేదంటారు. ఐదరాబాదనుండి పెదబాబులొత్తే — కోళ్లు కొడతారు, మేకల్నేస్తారు, బుడ్లు బుడ్లు సఫా సేస్తరుగాని, ఎలుతురుకి, గాలికి ఈ గది కిటికి బాగుసేయించరు. ఈ యాపీసు పన్లంటే భాడుఖాసాకిరీ యన్నమాట. ఈ గదిలోకి దొరెల్తే, బయట కొచ్చేతలికి, సింపిరి దయ్యమైపోతడు. యొరికి కావాలి బాబూ మా బాధలు. నౌక్రముండా వోళ్లం. బరించక తప్పదుగదా. మాతో మీకూ బాదే. మీ బట్టలన్నీ కరాబైతై. సానం సేసినట్టు వొళ్లంతా తడిసిపోద్ది...' అన్నాడు నందయ్య, లోని కాగితాలు బయట పెడుతూ.

'నందయ్యా... ఈ ఫారాలు, పుస్తకాలు ఇంత ముఖ్యమైనవిగదా, మరి ఈ గదినిండా ఇన్నిన్ని ఎలకలు వున్నాయి. అన్నీ పాడు చేస్తున్నాయి. మీ అయ్యగారికి తెలీదా ?'

'తెలికేమండి. పట్టించికుందికి, బాగు సేయించిందికి, ఆరికి టైమెక్కడిదండి ? ఎప్పుడు సూసినా — అయిదరాబాదు, ఇజయవాడ తిరగడం, వొచ్చిన బాబులికి మర్రేదలు సెయ్యడం, ఇంజామర్లు ఇసరడం... మరెంత కుసామతీ సెయ్యకపోతే, తొమ్మిదేళ్లు, ఇక్కడే ఏళ్లు పాతుకుపోతారండి. మా యాపీసరైతే జొగానీండి, పేణం మా సాలొస్తందండి... స... సావు నయంగానీండి, ఇలాంటాపీసరు ఏ జన్మకీ వద్దండి...' విసుగు, అసహ్యం, న్యూనత, నందయ్య మాటల్లోనూ, ముఖంలోనూ స్పష్టంగా చూశాడు భూపతి.

'ఇది సహజమే. ఆఫీసరు ఎంత మంచి వాడైనా, కింది ఉద్యోగస్తుల్ని ఎంత ఆదరణగా, ప్రేమగా చూసినా, వాళ్లు మాత్రం అతణ్ణి ఒక రాక్షసుడిగా వూహించడం—ఏం కొత్త గనక ? అందులోనూ ప్యూన్లయితే మరీను. ఉచ్చం, నీచం—వుండవు వీళ్లకి. ఎంతమాట పడితే, అంతా అనేయడమే. ఆఫీసరు బాధలు, బాధ్యతలు, కష్టాలు వీళ్లకేం తెలుస్తాయి—' అనుకున్నాడు మనసులో అతను.



వోల్టాస్ నుంచి-చల్లబరచుటలో నం.1

అనుమతిపొందిన వోల్టాస్ డీలర్ వద్ద లభించుచున్నది

మెస్సర్స్: శ్రీ భాస్కర ఆటో ఏజన్సీస్,
సుభాష్ రోడ్డు, కాకినాడ-1.
Phone No. 4112.

CMV-77-152-TEL



సినిమారంగాన్ని ప్రవేశించిన కొత్తతార. పేరు సరసు. ఈమె పుట్టినది రాజమండ్రిలో. మెట్రిక్ వరకు చదివింది.

చిన్నతనంలో అనగా పదేండ్ల ప్రాయం నుండి సినిమాలు చూడడం, అందులో నటీనటులు నటించిన విధానాన్ని అనుకరించడం నేర్చుకుంది.

ఈమెకు శారద, జమున అంటే చాలా ఇష్టం. వీళ్ళు నటించిన చిత్రాలను కనీసం మూడుసార్లయినా చూస్తుందట.

1972లో కుటుంబ పరిస్థితులు దెబ్బతిన్నాయి. సంసారాన్ని కాపాడవలసిన భారం ఈమెపై పడింది. వేషాలు వెయ్యడం తప్పనిసరి అయింది.

ఈమె "ప్రాణస్నేహితులు" నాటకంలో ముఖ్య పాత్రను పోషించింది.

'సినిమా రంగంలో మీకు ఆదరణ లభించినదా?' అని ప్రశ్నించాను. "మంచి వేషాలు వస్తే వెయ్యమని పెద్దలు సలహాయిచ్చారు. కానీ పెద్ద వేషం నా వరకు వచ్చేట్టు లేదు." అన్నది.

"మీరు అలాంటి ఆశలు పెట్టుకుంటే ఇప్పట్లో యిరాదేరదుగాని ఏదివస్తే దానిని వేసి అందులోరాణించ దానికి కృషి చెయ్యండి. క్రమేపి పెద్దపాత్రలువస్తాయి' అని ఆమెకు నేను సలహాయిచ్చాను.

ఇప్పుడు వి. మధుసూదనరావు కృష్ణవేణి చిత్రంలో ఒక వేషన్ని, దాసరి నారాయణరావు బంట్రోతు భార్య చిత్రంలో ఒకపాత్రను, లక్ష్మీ దీపక్ ఇంటికోడలులో ఒకభూమికను యిచ్చినట్టుచెప్పింది.

రాజు—శేషుగార్ల వద్ద నాట్యం అభ్యసిస్తున్నట్టు చెప్పింది.

—శ్రీనివాస్

---

'అయ్ బాబోయ్...ష్...ష్...ఏదోకుట్టేసినాదిబాబూ...కుట్టేసినాది...తేనో...ఎసకో... ఓ నమ్మో లమ్మో...మండిపోతందండి బాబూ... మండిపోతుందండి అబ్బబ్బ...' అంటూ గదిలోంచి, వరండాలోకి ఒక్క వుదుట్న వచ్చేశాడు నందయ్య.

ఆ తేలో, ఎలకో తనని ఎక్కడ కుట్టేస్తుందో అని, భూపతి ఛెంగున వరండాలోకి వచ్చేసి, నందయ్య కుడికాలి బొటన వేలు చూశాడు.

చిన్న బొజ్జం. అందులోంచి, బయటకు తొంగిచూస్తూన్న నెత్తురు చుక్క. వేలు గట్టిగా పట్టుకుని, ఆప సోపాలు పడిపోతున్నాడు నందయ్య.

ఏం చెయ్యాలో తోచలేదు భూపతికి.

'నువ్వు కాస్త గట్టిగా ఆ వేలు పట్టుకో నందయ్యా...'అంటూ జేబురుమాలు తీసి కట్టు కట్టి—

'శర్మగారితో చెప్పి వస్తానుండు. మరాగదిలోకి వెళ్లకు' అంటూ, ఆఫీసరుగారి గదిలోకి వచ్చిన భూపతి, అక్కడి దృశ్యంచూసి తుళ్లిపడ్డాడు.

ఆఫీసర్‌గారి ముద్దు పట్టి, చిన్నారి రాజా వారు, సంచీలో గోప్యంగా దాచిన కేజీ కాజూ పప్పు పేకెట్టూ, జబర్దస్తీగా ఓపెన్‌చేసి, రెండు పిడికిళ్లతోనూ, ఇష్టేను సారం తినడం మొదలు పెట్టాడు.

పాపం వాడికేం తెలుసూ, ఈ జీడిపప్పు తన తండ్రిని ఉద్దేశించి సమర్పించిందికాదని! వాడికి తెలిసిందల్లా ఒక్కటే !!

నాన్నగారి టేబిల్ మీదగాని, కిందగాని, పక్క బీరువా వెనకగాని, ఏదున్నా—అనగా, ఏపిల్స్, ద్రాక్ష, పూతరేకులు, అమృతపాణి అరటిపళ్ళు ఇత్యాది వేవున్నా, అవన్నీ తన హక్కు భుక్తాలనీ, అవి తను టేస్టు చేస్తేనే గాని, ఇంట్లోకి వెళ్లవని !

ఆ రివాజు ప్రకారమే, సంచీలోని జీడిపప్పు స్వేచ్ఛగా ఆరగించ సాగేడు వాడు.

ఏం చెయ్యాలో తోచలేదు భూపతికి. తానెందుకు వచ్చాడో మరిచిపోయి, జీడిపప్పు ధ్యాసలో పడ్డాడు.

'ఎలా ఈ క్రూరవాణ్ణి అదిలించడం ? జీడిపప్పు ఎలా దక్కించుకోవడం ? ఇదెక్కడి బాధరా భగవంతుడా...' అనుకుంటూండగా, లంచి తీసుకొని, శర్మగారు వచ్చారు. ఈ దృశ్యం చూసి ఆయన—

'ఒరెరోయ్... రాజూ... ఏమిటా తినడం ? నమిలి తిను... జీడిపలుకు గొంతు కడ్డం పడగలదు... మెల్లగా తిన్నాయనా... ఆ...పప్పు వేయించిందా... పచ్చిదా...' అని భూపతికేసి ఓసారి చూసి, తానూ, ఓ నాలుగు ఇంతింత పలుకుల్ని చేతిలోకి తీసుకుని, విలాసంగా, నోట్లో వేసుకుని, నములుతూ—

'భూపతిగారూ... మీరు తెచ్చారా ? మా వాడికి భలే ఇష్టం లెండి...థేంక్స్... ఆ... మీ పనై పోయిందా ? నందయ్య ఏం చేస్తున్నాడు... ?' అన్నారు.

ఏం చేయ్యాలో, ఏం మాట్లాడాలో, ఏమీ తోచలేదు భూపతికి.

ఆఫీసర్లు ఎంత టేక్టికల్‌గా మాట్లాడతారు ! థేంక్సని, మీరే తెచ్చారా అని, మా వాడికిష్టమని మీకెలా తెలుసని— ఇలా చాలా తమాషా డైలాగులు ఉపయోగిస్తారు. ఇవతల వాడు మరేవిధంగానూ, నోరు విప్పడానికి అవకాశమే లేనట్టుగా ఉంటాయవి.

'ఇది మీకుకాదు. మీ కొడుక్కి అంతకన్నా కాదు. మా ఆఫీసర్ ఆశీర్వాదంగారికి. భేషజంగా విప్పేసి, మింగెయ్యడమే గాక పై పెచ్చు, లబ్జు కబుర్లాడుతున్నారా...' అని అందామనుకున్నా. అనలేకపోయాడు భూపతి.

రేపు తనకి ఈయనే ఆఫీసర్‌గా రావచ్చు. లేదా, తనకే ఇక్కడికి బదిలీ కావచ్చు. అప్పుడీయన కక్ష సాధించవచ్చు. పోయింది పోల్లు అనుకోవడం మేలు. ఖర్మ... కొందరు సిగ్గులు, లజ్జలు, మానాభిమానాలు, ఇంగిత జ్ఞానాలు, ఇత్యాదివి వదిలేస్తారు.

చేసింది వెధవ పనైనా. అదేదో ఘన కార్యంలా, మురిసిపోయే మురికి గుంటలు కొందరు. వీళ్లందర్నీ భరించక తప్పదు, తల అమ్ముకున్న నేరానికి.

'హి... హి...' అనే ఓ అర్థంలేని నవ్వు నవ్వి, తనని తాను కంట్రోలు చేసుకుంటూ—

'దానికేంలెండి సార్...పాపం, నందయ్యకి తేలో ఏదో కుట్టింది. తమ వద్ద మందేదైనా...'

'...నావద్ద మందెలా వుంటుందండీ ? నేనేమైనా డాక్టర్నా ఏమన్నానా ? ఆస్పత్రి కెళ్లాలంటే, మైలున్నర నడవాలి. ఎందుకూ, బ్లేడో, చాకో బాగా కాల్చేసి, ఆ కుట్టినచోట మెల్లిగా గాటు పెడితే, అదే పోతుంది. అప్పరాల్...తేలుకి అంత అర్భాటమేమిటీ...'

అన్నారు శర్మగారు, చిన్నరాజా వారికి నమీ సిన్సూ.

ఇంతలో ఆ రాజావారు 'ఖంయ్' మంటూ ఏడుపు లంకించు కున్నారు.

'ఏవిట్రాజా ... ఏవైంది ... ఏవైంది బాబూ ...' అంటూ, ఊ ఇద్దైపోయారు శర్మగారు.

వాడు ఏడుపు ఆపడే. అయిదేళ్ల వెధవా, అమాంతం, టేబిల్‌మీద కథాకళి చెయ్యడానికి ఉపక్రమించాడు.

వాడి వొంటిమీద వున్నది ఒక్క నిక్కరు మాత్రమే. ఏ సూది గుచ్చుకుందో, ఏ చీమ కుట్టిందో అని శర్మగారు కంగారుపడుతూ, వాడి నిక్కరు కాస్త విప్పేసారు.

వాడు కాళ్లూ చేతులూ కొట్టుకుంటూ, గోలపెట్టేస్తూ, చివరకు కుడిచెయ్యి 'అక్కడ' పెట్టి, లబోదిబో మన్నాడు. సరిగ్గా అక్కడ కుట్టిన చీమ చచ్చింది కాని కుర్రాడు మంట భరించలేకో ఏమో, ఏకధారగా ఏడుస్తున్నాడు.

శర్మగారు, చాకచక్యంగా అక్కణ్నుంచి చచ్చిన ఆ చీమ రాణిని తీసేసి, రాజా వారిని ఇంట్లోకి తీసుకెళ్లిపోయారు.

అది ఆఫీసు ఇల్లూ కలిసినది కావడంతో, ఆయనకు మరీ సుఖంగా వుంది.

భూపతి, టేబిల్‌మీదా, క్రిందా, చిందర వందరగా పడివున్న జీడి పలుకుల్ని చూసి, నిరాశగా, నిస్పృహగా, వేదాంతిలా నవ్వుకుని, నందయ్యని చూడ్డానికి, బయటకు వచ్చాడు.

అక్కడ వాడు 'ఉస్సు ... అస్సు ...' అంటూనే, కాగితాలు సర్దుతున్నాడు.

'చూడు బాబూ...ఎంత పెద్ద తేలో ... కంటికి కనిపించింది గాబట్టి సచ్చింది గానీ, నేపోతే ఇంకెంత మందిని అంటబొడిసేసునో ...' అంటూ, భూపతికి, చంపిన తేలుని చూపించాడు నందయ్య.

దాన్నిప్పుడే చీమలు పడుతున్నాయి. ఇంత విషమున్న తేలునీ చీమలు ఫలహారం చేస్తున్నాయి.

'చీమలూ — తేళ్లూ' అనుకున్నాడు భూపతి.

ఎలా అయితేనేం, నాలుగు గోనెంకాలలో అవన్నీ వేసి కుట్టించి, ఆఖరి బస్సుకు ఎక్కాడు. వచ్చేముందు నందయ్య చేతిలో ఓ రూపాయి పెట్టాడు.

పలాసా వచ్చింది. జీడిపప్పు జ్ఞాపకానికి

# అన్నీ నల్లకాకులే

వచ్చింది. జేబులో డబ్బు చూసుకున్నాడు. తను మరెక్కడా ఏ ఖర్చూ చెయ్యకపోతే, అరకేజీ పప్పు వస్తుంది. కాఫీకూడా తాగకుండా, జీడిపప్పు కొన్నాడు భూపతి, ఆఫీసర్ ఆశీర్వాదంగారికోసం.

* * *

రాత్రి పదింటికి ఇల్లు చేరాడు. చెల్లెలూ, తమ్ముడూ నిద్రపోతున్నారు. స్నానంచేసి, భోంచేసి పడుకునేప్పటికి, పదకొండు దాటింది.

ఉదయం ఏడు అయితేగాని మెలకువ రాలేదు. తమ్ముడు బాబిగాడు, చెల్లెలు జయతో ఏదో అంటున్నాడు.

'జయా... జయా... ఇదిగో... అన్నే... మనకేం... జీడిపప్పు తెచ్చాడు. ఎప్పుడూ చాక్లేట్లేనా... ఈసారి ఎంచక్కా, పెద్ద పెద్ద జీడిపలుకులు... జీడిపప్పు తియ్యగా వుంటుందికదూ జయా...'

---

ఒక పెద్ద సినిమా స్టారుకి బాగా నిద్ర పట్టేది కాదు(ట.) ఒకరోజు ఆ స్టారు బాగా అలిసినట్లు కనిపిస్తే నిర్మాతగారు "నిన్న రాత్రి గూడా నిద్రపోలేదా?" అని అడిగారు.

"పోయానుగాని నిద్ర పట్టనట్లు కలలు వచ్చాయి!" అని స్టారు సమాధానం.

---

'తియ్యగా వుండదు బాబీ... కమ్మగా వుంటుంది. ఔనూ... పొట్లం ఏదీ...'

'అగో ... ఆ సంచీలో వుంది ... తిందామా...'

గుండె ఆగినంత పనైంది భూపతికి. 'ఇదేవిటిలా జీడిపప్పుకి, క్షణ క్షణ గండంగా వుంది. అక్కడలా చూస్తూండగానే హూత్ కాకీ అయిపోయింది. పదహారు రూపాయలూ, అష్టదిక్కులకూ అర్పణచేసి వచ్చేశాడు. ఇప్పుడీ అరకేజీకూడా హాంఫట్ అయితే, ఇహ ఆశీర్వాదంగారికి ఏం చెప్పుకోవాలి?...' అనుకుని —

'ఒరేయ్ బాబిగా... ఏవిటూ పనీ...ఆ...' అంటూ పక్కమీంచి లేచాడు.

'అది కాదన్నయ్యా...మరే,... నువ్వు మా కోసం జీడిపప్పు తెచ్చావుగా... తిందామనీ...' అన్నాడు బాబిగాడు.

'అది మనకు కాదు బాబీ... మనం వేరే కొనుక్కుందాంగా...' అన్నాడు అనునయంగా.

అప్పటికే, బాబిగాడు బిక్కముఖంవేశాడు. తనదనుకున్నది తనది కాదని తెలిసి, వాడి కళ్లల్లో నీళ్ళుకూడా తిరిగాయ్.

ఇది గమనించినా, గమనించనట్టు, భూపతి ఆ సంచీని, బీరువాలో పెట్టి తాళంవేసి, బాత్‌రూంలోకి వెళ్లాడు,

స్నానంచేసి, ఇవతలకు వచ్చేటప్పటికి, బాబిగాడు, సన్నగా గీ పెడుతున్నాడు. అమ్మ అంటోంది—

'ఏవిటి బాబీ సుప్పు మరీను. మనకి కాదంటే వినిపించుకో నక్కరలేదా? సాయంత్రం ఎంచక్కా అన్నయ్య నీకు కొని తెస్తాడుగా...'

'నా కొద్దు. ఇవే కావాలి. ఇవే ఎంతో బావున్నాయి...' అంటూ ఏడుపు స్థాయిని ఎక్కువ చేశాడు వాడు.

బాబిగాడు ఏడుస్తే భూపతి చూడలేడు. వాడు అచ్చు తండ్రి పోలిక. అందుకు.

ఛట్టున శర్మగారు, చినరాజావారు జ్ఞాపకం వచ్చారు.

పరుల సొమ్మయినా, అతి జబర్దస్తీగా, సొంత సొమ్ముకన్న ఎక్కువగా, విరజిమ్ముతూ మరీ తిన్నాడు ఆ పిల్లవాడు. చూస్తుండగానే, కేజీ పేకెట్టూ చిందర వందర అయిపోయింది. అక్కడ అలా కిక్కురుమనకుండా వూరుకున్న తను, ఇక్కడ తన స్వంత తమ్ముడికి ఒక్క పలుకు ఇవ్వలేక పోయాడు.

భూపతి మనసు పాడైంది. గానీ, ఏం చెయ్యగలడు ?

చాక్లెట్లు కొనిస్తే విసిరి పారేశాడు బాబిగాడు.

పదింటికి భోంచేసి, రిక్షాలో, ఆ ప్యాకుతో, జీడిపప్పుతో ఆఫీసుకి బయలుదేరాడు భూపతి.

* * *

'ఇదేవిటోయ్ ఇదీ...జీడిపప్పు తెచ్చావ్...' ఆశ్చర్యంగా అడిగారు ఆఫీసర్ ఆశీర్వాదంగారు.

భూపతి కించిత్ కంపించి, తిరిగి సర్దుకుని — 'హి ... హి ... తమరు తెమ్మన్నారు కస్సార్...పలాసాలో...హి...హి...' అన్నాడు నసుగుతున్నట్టు.

'తెమ్మన్నానా ... మరిచిపోయుంటాను... ఓకే ... థేంక్స్ భూపతీ ... ఆ ... వెళ్లిన పనేమైంది...?' అంటూ ఆ పేకెట్టు డ్రాయర్లో పడేశారు.

భూపతి చెప్పాడు.

[46 వ పేజీ చూడండి]

'సరే. స్టాకు మన హెచ్. సి. రమణయ్య గారికి అప్పజెప్పి, వెరిఫై చెయ్యమను.


దేవి పిల్సు REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు

SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

MFRS: SEENU & CO., MADRAS-21

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి.గోపాలాచార్యుల వారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

మద్రాసు—17

ఆంగ్లేయబోధిని

(ENGLISH - TELUGU)

పిన్నలకు, పెద్దలకు ఉపయోగకరము. అక్షరాభ్యాసము కానివారుకూడా మా ఆంగ్లేయ బోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. బాల బాలికలకు చాల సహాయపడును. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషు ఉచ్చారణ పలుకు రీతి తెలుగులో వ్రాయబడి యున్నది. దీనిలో ఇంగ్లీషుకు తెలుగులో గ్రామరు, వ్యాసములు, ఉత్తరములు వ్రాయుట సామెతలు, కథలు మున్నగు విషయములు చక్కగా సులభశైలిలో యున్నవి. సుమారు 600 పేజీలుగల పుస్తకం వెల: రు.10/-పోస్టేజీఅదనం

బాలసరస్వతీ బుక్ డిపో,

ఫోన్ : 29868 మద్రాసు—1.


# అన్నీ నల్ల కాకులే

(10వ పేజీ తరువాయి)

ఆయన్నొకసారి రమ్మను. ఆ...నువ్వివాళ రెస్ట్ తీసుకుంటే తీసుకో...'అని ఫైళ్లలో తల దూర్చారు ఆశీర్వాదంగారు.

వారం రోజులు గడిచాయి. భూపతికి కొన్ని ఫారాలు, కొంత స్టేషనరీ కావల్సివచ్చి, రమణయ్యగారిని అడిగాడు.

'అదేవిటీ...మీరు స్టాకు తెచ్చాక,నలుగురికీ అవి పంచి పెట్టామే. మీకు అందలేదా...'

'అందలేదండి. అన్నిఫారాలు తెచ్చాను కదండీ ... అప్పుడే అయిపోయినాయా ...' ఆశ్చర్యంగా అడిగాడు భూపతి.

'ఎన్నిఫారాలండీ...మన కింద ఆఫీసులకు కూడా పంపేం. ఇంకెక్కడ వున్నాయి ? సరే...నా దగ్గర డజను ఫారాలున్నట్టున్నాయి. ఇస్తాన్లెండి ...' అంటూ రమణయ్యగారు తన పనిలో నిమగ్నమయ్యారు.

ఈ వారం రోజుల్లో, భూపతి, ఆశీర్వాదం గారికి, ఒక పది పదిహేను సార్లైనా కలిసివుంటాడు. గానీ ఏ ఒక్కసారీ, ఆయన జీడిపప్పు డబ్బు విషయం మాట్లాడ్డే !

ఇలా మరో పదిరోజులు గడిచాయి.

ఓ రోజు, ప్రింటింగ్ ప్రెస్ దగ్గర, పాత మిత్రుడు ప్రసాద్ కనబడి పలకరించాడు.

'...నువ్వేమిటీ...ఇక్కడ...'

'ఇదీ మా మాంగారి ప్రెస్‌రా. ఆయన తీర్థయాత్రలకి వెళ్ళారు. అంచేత ఓ పది రోజులుండి పోదామని వచ్చాను. ఇంతకీ తమరేం చేస్తున్నట్టు'

ప్రసాద్ అడిగాడు.

భూపతి చెప్పాడు.

'వ్వాట్... ఆ ఆఫీసులోనా ? మీ ఆఫీసర్ ఆశీర్వాదం కదూ?...'

'ఔను...ఏవలా అడుగుతున్నావ్?'

'అబ్బే...ఏంలేదులే. మొత్తం మీద మా గట్టి ఆఫీసరే...'

భూపతిలో ఏదో తెలుసుకోవాలనే ఆతృత కొట్టాడింది. ప్రసాద్‌ని గుచ్చిగుచ్చి అడిగాడు. అతను నవ్వుతూ—

'ఇందులో ఇంతగా నువ్వు అడగడానికేముంది? అతిరహస్యమూ, పరమబట్ట బయలూ అయిన ఈ 'మామూలు' విషయం నీకు తెలుసుననే అనుకున్నాను. కొంతమంది బాహాటంగా లంచాలు అడిగి తీసుకుంటారు. మరికొందరు పైకితేలకుండా స్వయంపాకం సంపాయించుకుంటారు. కొందరు తాముగా డైరెక్ట్ వ్యవహారంచేస్తే, మరికొందరు, తాము పరమనిష్టా గరిష్ఠులమని, గుమాస్తాల ద్వారా పనులు చేయిస్తారు. ఇదిగో...ఈకోవకు చెందుతాడు మీఆశీర్వాదం. ఇలారా ఓ సారి లోపలికి...' అంటూ భూపతికి ప్రెస్‌లోకి తీసుకెళ్లాడు.

అక్కడ తనకళ్లని తానే నమ్మలేని నిజాన్ని చూశాడు భూపతి.

తాను తెచ్చిన ఫారాలు, బౌండు పుస్తకాలు ఓ మూల వున్నాయి. ఆ ఫారాల తలలు ఉత్తరిస్తోంది కటింగ్‌మిషన్. ఆ ఫారం తలమీద ఓ నాలుగంగుళాల వెడల్పు పీలిక పోతే, ఇహ మిగిలిందంతా తెల్లకాగితమే. 'ఈ పేపరంతా చౌకగా వెయ్యిరూపాయలకు తీసుకున్నాం. ఆ బౌండు పుస్తకాలు చూశావా? అవి ఎలుకలు కొరికి పాడుచేసినవి. వాటి అంచులుజాగర్తగా కట్ చేసి, కుట్టు దగ్గర, కేలికో పీటీ అంటించేస్తే, అవి కొత్త పుస్తకాల్లా తయారౌతాయి. అవి రెండువందల రూపాయలకు తీసుకున్నాం. ఇంతకన్న ఘోరం ఇంకోటి వుంది. అదీ తెలీదా నీకు ?' అడిగాడు ప్రసాద్.

భూపతి తలలో రైళ్లు పరిగెడుతున్నాయి. ఆశీర్వాదం గారిమీద గౌరవం మంచులా, కరిగిపోయింది.

'అదేవిటలా చూస్తున్నావ్ ? మీరున్న మామిడితోట... అదేరా సన్నాసీ... మీ ఆఫీసున్న మామిడితోట, ఈ ఏడు విరగ కాసింది. దాన్ని అంటే, ఈఏటి పంటని అమ్మేరు. మేమే కొన్నాం. ఎంతకో తెల్సా ? మూడు వేల అయిదువందలకి. గానీ, ఒరేయ్... రశీదు ఎంతకో తెల్సా ? ఆశ్చర్యపోకు... మూడువందల ఏభై మూడు. అమ్మిన రేటుకీ, రశీదుకీ ఎక్కడైనా పొంతన వుందా ? బేరం చేసి అమ్మేం — అని నమ్మించడానికి ఇలా మూడువందల ఏభై మూడు అని, చివర్న మూడువేసి రశీదు సృష్టించేరు.

చూడొరే, ఏదో ఒక మార్గంలో ధన సంపాదనే ముఖ్యం ఈ రోజుల్లో.' అన్నాడు ప్రసాద్.

భూపతి నోటంట మాట పెగల్లేదు.

**Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna**